# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది. 15.03.2021

## బ్యాంకుల ప్రయివేటీకరణను ఆపాలి
# బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీపీఐ(ఎం) మద్దతు

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ వ్యాపితంగా వందలాది ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రభుత్వరంగాన్ని బలహీనపరుస్తోంది. దీనిలో భాగంగానే ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రయివేటీకరణకు పూనుకున్నది. ఈ చర్య వల్ల బ్యాంకింగ్ రంగానికే కాకుండా, ప్రజల డబ్బులకు కూడా రక్షణ లేకుండా పోతుంది. తక్షణమే బ్యాంకుల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రభుత్వ బ్యాంకులు లేకపోవడంతో ప్రజలు నష్టపోతున్నారు. 2009లో అమెరికాలో ప్రయివేటు బ్యాంకులు దివాలాతీస్తే ఆ బ్యాంకుల్లోని డిపాజిట్‌దారులు మరియు యూరప్ పెట్టుబడిదారులు తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం నరేంద్రమోడీ ప్రభుత్వం కూడా కార్పొరేట్ల ప్రయోజనం కోసం భారత ఆర్థిక వ్యవస్థను వారికి అనుసందానం చేయడానికే బ్యాంకుల ప్రయివేటీకరణకు పూనుకున్నారు. ఇప్పటికే అనేక బ్యాంకులు దివాలా తీసాయి. ఇటీవల లక్ష్మీబ్యాంకు, యాక్సిస్ బ్యాంకులు దివాలా తీస్తే వాటిని కాపాడేందుకు ఎస్‌బిఐ, ఇతర ప్రభుత్వరంగ బ్యాంకుల ద్వారా వాటాలు పెట్టించారు. గత మూడేళ్ళల్లో కొన్ని ప్రభుత్వ బ్యాంకులను మెర్జ్ చేసింది. ప్రస్తుతం మరి కొన్ని బ్యాంకులను ప్రయివేటీకరిస్తామంటూ ప్రకటన చేసింది. దీంతో గ్రామీణ బ్యాంకులు మూతపడి ఉద్యోగాలు పోతాయి. ప్రయార్టీ సెక్టార్లు, వ్యవసాయరంగం, చిన్నతరహ పరిశ్రమలు, చేతివృత్తులు, రైతులు, పొదుపుసంఘాల మహిళలకు వచ్చే తక్కువ వడ్డీ రుణాలు అందకుండా పోతాయి. ప్రజల డిపాజిట్లకు భద్రత కరువవుతోంది. సంక్షేమ పథకాలకు బ్యాంకింగ్ సేవలు దూరమవుతాయి. సర్వీస్ ఛార్జీల పేరుతో ఖాతాదారులపై విపరీతమైన భారాలు వేస్తారు. బ్యాంకు ఉద్యోగాల్లో సామాజిక తరగతులకున్న రిజర్వేషన్లు పోయి తీవ్రంగా నష్టపోతారు.

భారత ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం, బ్యాంకులను ప్రయివేటు శక్తుల నుండి కాపాడి ప్రజల సొమ్ముకు భద్రత కల్పించడం కోసం, బ్యాంకింగ్ సేవలు దేశ వ్యాపితంగా విస్తరించడం కోసం 1969లో బ్యాంకులన్నీ జాతీయం చేబడ్డాయి. కానీ దీనికి విరుద్ధంగా నేడు నరేంద్రమోడీ ప్రభుత్వం బ్యాంకులను ప్రయివేటీకరణ చేస్తున్నది. ఇది దేశానికి తీవ్ర నష్టం.

దేశ ఆర్థిక వ్యవస్థను, బ్యాంకింగ్ రంగాన్ని రక్షించుకోవడానికి పది లక్షల మంది బ్యాంకు ఉద్యోగుల ఐక్య వేదిక ఈ నెల 15, 16 తేదీల్లో తలపెట్టిన అఖిల భారత సమ్మెకు సీపీఐ(ఎం) తన సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నది.

(తమ్మినేని వీరభద్రం)
రాష్ట్ర కార్యదర్శి